# కొత్త సంవత్సరం

★

"నవ్వులపాలీ"

ఎంత ఆలోచించి,— చించినా,— తేలిందికాదు!

ఈ రెండింట్లో ఏదైనా ఆపెయ్యాలి.

లేకపోతే—!

మంగలాడికీ,— స్నోసీసాలకీ స్వస్తి చెప్పడమా,—

లేక,—

కాఫీని మానెయ్యడమా,—

ఇదే సమస్యల్లో నిద్రల్ని చంపుకున్నాం!—

గంటకి నాలుగు కప్పుల కాఫీని కాళీ చేస్తూ!

ఆమె అంటుందీ,— మొదటి దానికే స్వస్తి చెప్తే బాగుంటుందని.

రెండోదాన్ని మానేస్తే మంచిదంటాను నేను, కాళీ కాఫీకప్పుని జాలిగ చూస్తూ!

హాస్టేళ్ళల్లో కొట్టెయ్యొచ్చు నన్న ధీమాతో,— స్వార్థంతో,— ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాను. పైగా అంటాను—

"మంగలాడికైతే ఎంత ఔతుంది! ఓ రూపాయేగా! కాఫీకైతే నాలుగు నోట్లలో ఒక టోదులుకోవాలి!"

కానైతే, ఆవిడ రెండాకు లెక్కువ చదువుతుంది!

"కాఫీ మానేస్తే కళ్ళూ— గుండే నొప్పులు పెట్టాయి......అదీకాక, మంగలాడు పండుగ రోజుల్లోనూ,— పర్వదినాల్లోనూ, వేళకాని వేళ వస్తూంటాడు...... స్వయంగ మీరేమైతే సూర్యోదయం సరికి శుభ్రంగ మల్లిపువ్వులాగ తయారవ్వొచ్చు..!"

"నీ మాటాకాదు!— నా మాటా కాదు!— రెండింటినీ మానేద్దాం!"

సరే అంటే సరే అని......

ఆరంభించేదేదో కొత్తసంవత్సరంపూటామైతే బాగుంటుందని,— ఆ రోజుకోసం కాసుకు కూర్చున్నాం,— వున్న కాఫీని వూదేస్తూ!

వచ్చింది ఆ రోజు!

రాదూ మరి?

★

నేనూ నా "షేవింగ్ సెట్టూ" అద్దంముందు కూర్చున్నాం.

సినీమాల్లోలాగ Dressing Table ముందు రోటరీ కుర్చీలో కూర్చుని,— హాయిగ— అని కలలు కనేవాణ్ణి!

కాని ఆవిడ వూరుకుంటుందీ!

"బ్రాహ్మణకులంలోపుట్టి,— ఏమిటీ ఛండాలం — ఛీ!......"

సబ్బురాశా.

చెంపలు,— గడ్డం— పెదిమల మీదా, కిందా— చాల సరదాగవుందీ,— ఊ! అంతా రాశా!

ముక్కూ, కళ్ళూ, నుదురు, సబ్బు నురుగుల్లోంచి తొంగిచూస్తోన్నై !

ఆయుధ హస్తుణ్ణై వుపక్రమించా.

ముళ్ళతో పాటు మాంసముక్కలూ వూడొచ్చాయి, — ఎంతో బాంధవ్యం ఏడుస్తున్నట్టు !

తెల్లని ముఖమంతా ఎఱ్ఱటి నెత్తురుమచ్చలతో నిండిపోతోంది !

'మధ్యమధ్య — నాచులాగ — నల్లటి ముళ్లు, నవ్వుతోన్నై ! — అసహ్యంగ !

మళ్ళీ రాశాను సబ్బు !

అబ్బ......! మంట..........!

కొత్త సంవత్సరంపూటా ఏమిటీబాధ !

అహంభావం ఒకటి ఏడుస్తోందికదూ, — చెప్పనిస్తుందీ !

గర్వంగ కొళాయిదగ్గర స్నానంచేశా! -- ముఖం ఎంత మాడిపోతున్నా, — నాది కానట్టు !

విస్తరి ముందు కూర్చుని, —

వంచుకుని, — వంచుకుని ! —

ఎంతసేపు దాచగలను ? —

"ఏమిటండీ అదంతా ?" —

నెత్తురు గంట్లు, — ఆకలిమంటలు, — ఎంత ఘోషించినా నాకు బాధించలేదు గాని, —

ఈ అవమానం నిలువునా కూల్చేసింది !

"ఛీ! — ఏమిటీ! — మనిమంతవాళ్ళే, — మొగవాణ్ణి, — వెధవ మంగలాడంటేనా చెయ్యలేకపోయ్యారు! -- ... పాపమయి, -- ఎందుకీ జన్మ ! ......

ఏమీ తినలేకపోయ్యాను !

ఒళ్లు వేడెక్కింది !

కళ్లు తేలిపోయాయి నొప్పులుతీస్తో !

నిద్రలేచేసరికి, కుర్చీలో కాంతం కథలు చదువుతో టేబిల్ మీద ఆమాట, -- పేపైన, — స్నేసీసా, — రెండూ ఈమాసం మంగలాడి ఖర్చు మింగేస్తుంటై, — ఏం కూడిక ! —,

ఆపక్క మంచుసీసా !

నవ్వొచ్చింది నాకు !

దాన్తో దగ్గా కలిసి —

"నీళ్లు మరుగుతున్నై కామోసు — గుండవేసి వస్తా —" అని తుఱ్ఱున జారింది !

హృదయానికి హాయి అనిపించింది ఆమాట !

## కథకులకు మనవి

కథాంజలికి కథలు పంపేవారు రెండు పుటలకు ఎక్కువ లేకుండా వుండేలాగ చూడాలి. కథలుతప్ప వ్యాసాలు ప్రకటింపబడవు. కథలు సమాజజీవనానికి సంబంధించినవిగా వుండాలి. సీరియల్ కథలు వేయబడవు.

— ఎడిటరు.